## తెలుగు శాఖ, ఆర్ట్స్ కళాశాల
## ఉస్మానియా విశ్వవిద్యాలయం

2nd

# TELUGU LITERARY CONGRESS (TLC) - 2026

2వ

# తెలుగు సాహిత్య మహాసభ-2026

**9 & 10**

**ఫిబ్రవరి, 2026**

వేదిక : రూం. నెం. 133

ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయం

హైదరాబాద్, తెలంగాణ.

## ప్రస్తావన:

డిజిటల్ యుగంలో ప్రపంచమంతా కొత్త పోకడలు పోతోంది. కృత్రిమ మేధ (ఏఐ) మునుపెన్నడూ లేనంతగా అన్ని సామాజిక వ్యవస్థల్లోకి దూసుకొస్తోన్న సమయమిది. ముఖ్యంగా, యువతరం జీవనశైలి పెనుమార్పులకు గురవుతోన్న కాలమిది. యువత ఆలోచనల్ని, వారి చైతన్యాన్ని ప్రభావితం చేస్తున్న సంధికాలం ఇది. ఒకరకంగా 'ఏఐ' నిర్దేశించిన మూసల్లోకి వారి జీవితాలు కుదించబడడం, అదే 'ఏఐ'ని వాడుకొని అవకాశాలను అందిపుచ్చుకోవడం రెండింటినీ అనుభవంలోకి తీసుకుంటున్న ఒక సంక్లిష్ట సందర్భమిది. సాహిత్యం వంటి సృజనరంగాల 'మౌలికత' పెనుసవాలుకు గురువుతోన్న కాలంలో యువ రచయితల ఆలోచనలు, వారి దృక్పథాలు ఎలా ఉన్నాయి? వారి రచనా వ్యాసంగంపై సామాజిక, సాంకేతిక రంగాలు ఎలాంటి ప్రభావాన్ని చూపుతున్నాయి? వారి సాహిత్య ప్రయాణాలు ఎదుర్కొంటున్న సవాళ్లు ఏంటి? మొదలైన ఎన్నో వైవిధ్యమైన విషయాల కలబోతకు, పరిష్కార మార్గాలను సామూహికంగా అన్వేషించాలనే లక్ష్యంతో **2nd TELUGU LITERARY CONGRESS (TLC) (తెలుగు సాహిత్య మహాసభ)ను 09 & 10 ఫిబ్రవరి, 2026న తెలుగు శాఖ, ఆర్ట్స్ కాలేజి, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిర్వహించాలనుకుంటున్నాం.** ఈ విషయాన్ని మీతో పంచుకోవడం ఎంతో సంతోషంగా, ఉత్సాహంగానూ ఉంది.

## మహాసభ ఇతివృత్తం, లక్ష్యాలు:

వెయ్యేళ్ల తెలుగు సాహిత్యం విభిన్నమైన ప్రక్రియలతో, వైవిధ్యమైన తాత్త్వికతతో ఎంతో సంపద్వంతంగా ఉంది. ఈ క్రమంలో తెలుగు సాహిత్యం డిజిటల్ రూపం తీసుకుంటున్న ఈ యుగంలో యువరచయితల కేంద్రంగా ఈ మహాసభ ఉండబోతుంది. ముఖ్యంగా విద్యార్థి, సామాజిక ఉద్యమాలు బలహీనమవుతోన్న ఈ డిజిటల్ యుగంలో యువతరం ఆలోచనల్ని ఆవిష్కరించుకోవడం, అకడమిక్ డిస్కోర్స్‌కు ఒక అవకాశాన్ని కల్పించడం ఈ మహాసభ కీలకోద్దేశం.

చరిత్రకు ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్, సైన్స్‌కు ఇండియన్ సైన్స్ కాంగ్రెస్‌లు ఉన్నాయి. అటువంటి విశాలమైన ప్రాతిపదికను, దార్శనికమైన భావనను తెలుగు సాహిత్య ప్రపంచంలో నెలకొల్పాలనే ప్రధాన లక్ష్యంతో జరుగుతోన్న ఈ TELUGU LITERARY CONGRESS (TLC) పరంపరలో ఇది రెండోది. రెండు సంవత్సరాల క్రితం 15, 16 & 17 ఫిబ్రవరి, 2024న తెలుగు శాఖ, ఆర్ట్స్ కాలేజి, ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా ఎంతో ఉత్సాహంతో మొదటి లిటరరీ కాంగ్రెస్‌ను విజయవంతం చేసుకున్న విషయం మీకు తెలిసిందే.

యువతరం చేస్తున్న సాహిత్య సృజన కేంద్రంగా ఈ రెండో లిటరరీ కాంగ్రెస్ రూపొందించబడింది. వారి సృజనను వాళ్లచేతనే మూల్యాంకనం చేయించడం, ఈ క్రమంలో వారు చేసిన ప్రయాణం, ఎదుర్కొన్న ఒడిదుడుకులు, అధిగమించి నిలబడిన సందర్భాలను రికార్డ్ చేయడం ఈ మహాసభల లక్ష్యం. ఈ మహాసభలో అందరూ యువ సాహితీవేత్తలే రిసోర్స్ పర్సన్స్‌గా తమ అభిప్రాయాలను కలబోసుకుంటారు. పాల్గొనబోయే సాహిత్య విద్యార్థులు, సాహిత్య పిపాసకులు మొదలైన వారందరూ యువతే కావడం మరో విశేషం. వారికి తెలుగు భాషా సాహిత్యాలపట్ల, సంస్కృతిపట్ల గాఢానుభూతిని, ఎరుకను కలిగించండం ఈ లిటరరీ కాంగ్రెస్ ఉద్దేశం.

## తెలుగుశాఖ, తెలుగులిటరరీ కాంగ్రెస్ గురించి

ఉస్మానియా విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ 1919లో నిజామాంధ్ర రాష్ట్రంలో ఏర్పడింది. మీర్ ఉస్మాన్ అలీఖాన్ 1917 ఏప్రిల్ 25న, ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేయడం తెలుగుశాఖకు ఆలంబన అయింది. ఆధునిక గేయ కవిత్వాన్ని సమున్నత స్థాయికి తీసుకొచ్చి, కవిత్వంలో ఆధునికతను

ప్రోదిచేసిన రాయప్రోలు సుబ్బారావు తెలుగుశాఖకు మొదటి అధ్యక్షుడిగా పనిచేసారు. 2019లో తెలుగుశాఖ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకొంది. బోధన, పరిశోధనరంగాల్లో తెలుగుశాఖ ఈ వందేళ్ళకాలంలో సారవంతమైన కృషి చేసింది. ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం, ఆచార్య బిరుదురాజు రామరాజు, సి. నారాయణరెడ్డి మొదలైన ప్రముఖులు ఈ శాఖలో పనిచేసారు. తెలుగుశాఖ ఆంధ్రమహాభారత సంశోధిత ప్రతిని సిద్ధంచేసి పఠనానికి, పరిశోధనకు బాటలువేసింది. ఇప్పటికీ నిష్ణాతులైన అధ్యాపకులతో తెలుగు శాఖ బోధన, పరిశోధన రంగాల్లో కృషిచేస్తోంది. తెలుగు సమాజాలను ఎంతో చైతన్యం చేస్తోన్న ఈ తెలుగు శాఖకు ఆచార్య సాగి కమలాకర శర్మ ప్రస్తుతం శాఖాధ్యక్షులుగా పనిచేస్తున్నారు.

విశ్వవిద్యాలయం స్థాయిల్లో చరిత్రకు 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్', సైన్స్‌కు 'ఇండియన్ సైన్స్ కాంగ్రెస్' ఉన్నట్టు తెలుగు భాషాసాహిత్యాల పరిశోధనకు, అధ్యయనానికి లేవు. ఈ ఖాళీని పూరించి, అకడమిక్ పద్ధతుల్లో తెలుగు భాషాసాహిత్యాలకు ఒక వేదిక కావాలనే ఆలోచనతో తెలుగు లిటరరీ కాంగ్రెస్ ఫిబ్రవరి, 2024లో ఆర్ట్స్ కాలేజి, ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా ప్రొఫెసర్ చింతకింది కాశీం అధ్వర్యంలో ఏర్పాటైంది. మొదటి కాంగ్రెస్ ఫిబ్రవరి, 2024న ఆర్ట్స్ కాలేజి, ఉస్మానియా విశ్వవిద్యాలయం వేదికగా జరిగింది. అది ఇచ్చిన ఉత్సాహంతో ఈసారి యువ రచయితల సృజన కేంద్రంగా రెండో లిటరరీ కాంగ్రెస్ ఉండబోతుంది.

## మహాసభ కార్యక్రమాలు

ప్రారంభ, సమాపనోత్సవాలతో పాటూ ఈ మహాసభలో మొత్తం పద్నాలుగు సమావేశాలు ఉంటాయి. అందులో ఐదు ప్యానెల్ డిస్కషన్స్ ఉంటాయి. రెండు రోజులపాటు సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయి. ఇవి సాయంత్రం 5:00 గంటలకి ప్రారంభమై రాత్రి 9:00 గంటల వరకు కొనసాగుతాయి. వీటిలో కవితా దునియా, కవితా జిందగీ పేర్లతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎనిమిది మంది కవులు, ఐదుగురు గాయకులు, ఇద్దరు జానపద కళాప్రదర్శనకారులు ఇలా మొత్తం 30 మంది పాల్గొంటారు. వీరంతా ఆర్ట్స్ కాలేజి ముందు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బహిరంగ వేదిక మీదనుంచి వేలాదిమంది వింటుండగా సాముహిక కవితాపఠనం/గానం/ కళా ప్రదర్శన చేస్తారు. ఈ రెండు రోజులూ మహాసభలో పాల్గొన్న ఆహ్వానితులకు, ప్రతినిధులకు భోజన సదుపాయం కూడా ఉంటుంది. ఈ మహాసభ ముఖ్యంగా ఈ కింది ఇతివృత్తాల కేంద్రంగా జరుగుతుంది.

- డిజిటల్ యుగంలో సాహిత్య సృజన
- మేమెందుకు రాస్తున్నాం?
- సమాజ, సాహిత్య సంబంధాలు–యువ రచయితల స్పందనలు – ప్యానెల్ డిస్కషన్
- సోషల్ మీడియా– లైక్స్, షేర్స్ & వైరల్ సాహిత్యం–అభిప్రాయాలు – ప్యానెల్ డిస్కషన్
- డిజిటల్ యుగంలో పద్య కవిత్వం – ప్రాసంగికత
- యువ రచయితల సాహిత్యం–గమనం, గమ్యం – ప్యానెల్ డిస్కషన్
- సీనియర్ రచయితల నుంచి మేమేం కోరుకుంటున్నాం? – ప్యానెల్ డిస్కషన్
- కృత్రిమ మేధ సందర్భంలో 'సృజన' సంక్షోభం – ప్యానెల్ డిస్కషన్
- సాహిత్య పురస్కారాలు–యువత ఆలోచనలు
- యువ రచయితలు – అనువాదాలు, తెలుగు ప్రచురణారంగం
- కవి, గాయక/జానపద కళా ప్రదర్శనకారులతో సాంస్కృతిక సమ్మేళనాలు

## నమోదు సమాచారం

**రిజిస్ట్రేషన్ లింక్:** ఇక్కడ ఇచ్చిన QR Code సహాయంతో విద్యార్థులు, పరిశోధకులు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

**అధ్యాపకులు రిజిస్ట్రేషన్ రుసుమును**

**ఈ QR Code ను స్కాన్ చేసి UPI ద్వారా చెల్లించొచ్చు.**

రిజిస్టర్ చేసుకున్న వారికి భోజన సదుపాయం ఉంటుంది.

వసతి ఎవరికి వారు ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని గమనిక.

**రిజిస్ట్రేషన్ & రుసుము వివరాలు:**

అధ్యాపకులకు : 600/-

విద్యార్థులకు, పరిశోధకులకు ఉచితం

**రిజిస్ట్రేషన్ & రుసుము చెల్లింపు చివరి తేది: 05 ఫిబ్రవరి, 2026.**

రెండు రోజులపాటూ జరిగే తెలుగు సాహిత్య మహాసభకు హాజరు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ అందరికీ సాదర స్వాగతం

ప్రభుత్వ ఉద్యోగులైన ప్రతినిధులకు On duty సౌకర్యం ఉంటుంది

**సోషల్ మీడియా, హ్యాష్ ట్యాగ్‌లు :**

teluguliterarycongress@gmail.com

instagram.com/tlcongress

https://www.facebook.

www.youtube.com/@TLCONGRESS

**చీఫ్ ప్యాట్రాన్**
ప్రొ. కుమార్ మొలుగరం
వైస్ ఛాన్సలర్, ఉస్మానియా విశ్వవిద్యాలయం.

**ప్యాట్రాన్**
ప్రొ. జి. నరేష్ రెడ్డి
రిజిస్ట్రార్, ఉస్మానియా విశ్వవిద్యాలయం.

**సదస్సు కన్వీనర్**
ప్రొ. సాగి కమలాకర శర్మ
అధ్యక్షులు, తెలుగు శాఖ
ఉస్మానియా విశ్వవిద్యాలయం.
ఫోన్ : 9704227744

**సదస్సు డైరెక్టర్**
ప్రొ. చింతకింది కాశీం
ప్రిన్సిపాల్, ఆర్ట్స్ కళాశాల,
ఉస్మానియా విశ్వవిద్యాలయం.
ఫోన్ : 9701444450

**నిర్వహణ కమిటీ**

ప్రొఫెసర్ కె. లావణ్య, డా. ఏలె విజయలక్ష్మి, డా. ఎస్.రఘు డా. సంగి రమేశ్, డా. చంద్రయ్య శివన్న, డా. ఇమ్మిడి మహేందర్, తీగల లావణ్య, పి. రాజీవ్ కుమార్.